# ‘ఎంజీఐటీ’కి బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డ్

Sakshi 12/10

మణికొండ : జాతీయ టెక్నికల్ ఎడ్యుకేషన్ సొసైటీ తరపున ప్రతి సంవత్సరం ఇచ్చే బెస్ట్ స్టూడెంట్ చాప్టర్ అవార్డ్‌ను ఈ ఏడాది గండిపేట్‌లోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాల దక్కించుకుంది. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో శుక్ర, శనివారాల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఐఎస్‌టీఈ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్. మురుగేసన్ ఈ అవార్డును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర మోహన్‌రెడ్డికి అందజేశారు.